31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 19 మార్చి 2026 పేజీలు : 8

## గల్ఫ్ సంక్షేమానికి నిధులకై భట్టికి విజ్ఞప్తి

◆బడ్జెట్ సాధన కోసం...అసెంబ్లీకి వెళ్లిన గల్ఫ్ నాయకులు



చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 18 : గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి బడ్జెట్ లో నిధులు కేటాయించాలని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నారై అద్వయిజరీ కమిటీ ప్రతినిధి బృందం బుధవారం అసెంబ్లీ ఆవరణలో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ బృందంలో ఎన్నారై అడ్వైజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, మెంబర్లు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల ఉన్నారు. మల్లు భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

## దుబ్బ రాజన్న గుడిపై రాజకీయ క్రీనీడ

◆ఇంకా కొనసాగుతున్న ఆలయ రంగుల వివాదం

◆అధికార వర్గానికి అంట కాగుతున్న అధికారుల నిర్లక్ష్యం



(కాలగిరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్)

జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్ మండలం పెంబట్ల కోనాపూర్ గ్రామంలో గల ప్రముఖ శైవ క్షేత్రం దుబ్బ రాజేశ్వర స్వామి దేవాలయం చుట్టూ నెలకొన్న రంగుల వివాదం రోజురోజుకు మరింత తీవ్రతరమవుతోంది. భక్తుల ఆరాధ్య దైవంగా, జిల్లాలో అత్యంత ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన ఈ ఆలయం ఇప్పుడు రాజకీయ రంగుల ముసుగులో చిక్కుకుపోవడం ఆందోళన కలిగిస్తోంది.గత నెల ఫిబ్రవరిలో మహాశివరాత్రి జాతర ఉత్సవాల సందర్భంగా ఆలయం పైభాగంలో కాంగ్రెస్ పతాకాన్ని తలపించే రంగులు అద్దడం వివాదానికి దారితీసింది. జాతర సమయంలో లక్షలాది భక్తులు తరలివచ్చే ఈ పవిత్ర క్షేత్రం ఆధ్యాత్మికతతో కళకళలాడాల్సిన వేళ రాజకీయ సంకేతాలతో కనిపించడం భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసింది. సోషల్ మీడియాలో ఈ అంశం పెద్ద ఎత్తున చర్చకు దారి తీసినా, అధికార యంత్రాంగం మాత్రం ఇప్పటికీ స్పందించకపోవడం మరింత అనుమానాలకు తావిస్తోంది. భక్తులు, స్థానికులు మాత్రమే కాకుండా ధార్మిక సంస్థలు, హిందూ సంఘాలు కూడా ఈ విషయమై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. “ఆలయాలపై రాజకీయ ఛాయలు పడకూడదు... ఇది కేవలం రంగుల సమస్య కాదు, విశ్వాసాల పరిరక్షణకు సంబంధించిన విషయం” అని వారు స్పష్టంగా చెబుతున్నారు. తక్షణమే వివాదాస్పద రంగులను తొలగించి ఆలయాన్ని సంప్రదాయ శైలికి తీసుకురావాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ వివాదం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు అధికారులు తీసుకున్న చర్యలు శూన్యమే. సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తుతున్నా, భక్తులు పలుమార్లు అభ్యంతరం వ్యక్తం చేసినా.. అధికారులు ఏమీ పట్టించుకోనట్టుగా వ్యవహరించడం పరిస్థితిని మరింత వివాదాస్పదంగా మార్చింది. ఇది కేవలం నిర్లక్ష్యం మాత్రమేనా? లేక అధికార వర్గానికి అనుకూలంగా వ్యవహరిస్తున్న

2లో

## సాంప్రదాయ “ఉగాది” ఉత్సవం

◆శ్రీ పరాభవ నామ సవత్సరం విశిష్టత



చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మార్చి (18) : ఉగాది తెలుగు సాంప్రదాయ నూతన సంవత్సర ప్రారంభాన్ని సూచిస్తుంది మరియు దక్షిణ భారతదేశంలో జరుపుకునే అత్యంత ముఖ్యమైన పండుగలలో ఇది ఒకటి.ఈ పండుగ పునరుద్ధరణ, శ్రేయస్సు మరియు కాలం యొక్క చక్రీయ స్వభావాన్ని సూచిస్తుంది, ప్రతి ముగింపు ఒక కొత్త ప్రారంభాన్ని తీసుకువస్తుందని ప్రజలకు గుర్తు చేస్తుంది.ప్రార్థనలు, పండుగ భోజనాలు మరియు సాంస్కృతిక సంప్రదాయాలతో జరుపుకునే ఉగాది పండుగను తెలంగాణ రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు సమాజాలు కూడా ఘనంగా పాటిస్తాయి. ‘ఉగాది’ అనే పదం రెండు సంస్కృత పదాల కలయిక: ‘యుగ’ అంటే ‘యుగం’ లేదా ‘యుగం’, మరియు ‘ఆది’ అంటే ‘ప్రారంభం’. అందువల్ల, ఉగాది అంటే ఒక కొత్త యుగం ప్రారంభం అని అర్థం. సాంప్రదాయ హిందూ చాంద్రమాన క్యాలెండర్ ప్రకారం చైత్ర మాసంలోని మొదటి రోజున

2లో

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

◆కలెక్టర్ గరిమ అగ్రవాల్

◆గంభీరావుపేట సీహెచ్ సీని పరిశీలించిన కలెక్టర్



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 18 : రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గంభీరావు పేట మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీ హెచ్ సీ)లో కలెక్టర్ బుధవారం పరిశీలించారు. పలువురు రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో ఏ ఏ సేవలు అందుబాటులో ఉన్నాయో వైద్యుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇన్ పేషెంట్ వార్డులు, మందులు ఇచ్చే గది, స్టోర్ రూమ్, వ్యాక్సినేషన్ గది, ఎక్స్ రే గది, యునాని హాస్పిటల్, ఆసుపత్రి ఆవరణ అంతా పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణ శుభ్రంగా ఉండాలని ఎంపీడీఓ కు సూచించారు.ఆసుపత్రిలో అవసరమైన మరమ్మత్తు పనులు చేయించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వైద్యులు,సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించాలని తెలిపారు.కార్యక్రమంలో టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్, జిల్లా వైద్య అధికారి రజిత, డీసీ హెచ్ ఎస్ రవీందర్, సర్పంచ్ మల్లుగారి పద్మ, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీవో రాజేందర్, డాక్టర్ సృజన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రంజాన్ ప్రార్థన స్థలాలను సందర్శించిన సీపీ

◆భద్రతా ఏర్పాట్లపై అధికారులకు కీలక ఆదేశాలు



చురకలు క్రైమ్ ప్రతినిధి,కరీంనగర్ మార్చి 18 : పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించే ఈద్గాల వద్ద భద్రతా ఏర్పాట్లను కరీంనగర్ పోలీస్ కమీషనరు గౌష్ ఆలం బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్శనలో భాగంగా సీపీ నగరం లోని ఈ క్రింది ప్రధాన ప్రాంతాలను సందర్శించారు. సాలెహ్ నగర్ ఈద్గా , సప్తగిరి కాలనీ ఈద్గా,కరీంనగర్ వన్ టౌన్ పోలీసు స్టేషన్ ముందుగల ఈద్గాలతోపాటు పలు ప్రార్థనా స్థలాలను సీపీ సందర్శించారు.సందర్శన అనంతరం సీపీ స్థానిక అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ప్రార్థనలు జరిగే సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఈద్గాల వద్ద భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈద్గాల వైపు వచ్చే రహదారులలో ట్రాఫిక్ జామ్ కాకుండా ఉండేందుకు, అవసరమైన చోట ముందస్తుగా రూట్ డైవర్షన్ (దారి మళ్లింపు) చర్యలు చేపట్టాలని ట్రాఫిక్ ఏసీపీని ఆదేశించారు. స్థానిక కమిటీలతో సమన్వయం చేసుకుంటూ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకునేలా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీపీ వెంట స్థానిక ఏసీపీలు, సీఐలు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహమ్మద్ ఇమ్రాన్‌కు సన్మానం



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 18 :** జగిత్యాల సెంట్రల్ ముస్లిం కమిటి ఎన్నికల కమిషనర్గా ఎన్నికైన సీనియర్ పాత్రికేయులు మహమ్మద్ ఇమ్రాన్ ను బుధవారం తెలంగాణ మైనార్టీ రైట్స్ ఫోరం అధ్యక్షుడు మీర్ ఖాజీం అలీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఇమ్రాన్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## పెన్షనర్ల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 18 :** తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రం లో ముస్లిం పెన్షనర్లకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విందులో హరి అశోక్ కుమార్ మాట్లాడారు.సోదర భావానికి,మత సామరస్యా నికి రంజాన్ పండుగ ప్రతీక అన్నారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత్ రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్,ఉపాధ్యక్షులు పూసాల అశోక్ రావ్,ఎం.డి.యాకూబ్,ఆర్గనై జింగ్ కార్యదర్శులు సయ్యద్ యూసుఫ్, ఎం.డి.ఇక్బాల్,రహీం,తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ సిపి అంశాన్ని..
## అసెంబ్లీలో ప్రస్తావించిన కౌశిక్

**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**



కరీంనగర్ సిపి గౌస్ ఆలం అంశాన్ని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బుధవారం అసెంబ్లీలో ప్రస్తావించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలగందల్లో జరిగిన ఫైరింగ్ ప్రాక్టీస్ లో సిపి సతీమణి, మిత్రులు ఫైరింగ్ చేశారని ఇందులో ఒక మహిళ గాయపడిందని, ఈ అంశం పత్రికల్లో కూడా వచ్చిందని ప్రస్తావించారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా ఇద్దరు కానిస్టేబుళ్లు సిపి ఆదేశాల మేరకు హైదరాబాదులో పని చేస్తున్న విషయాన్ని సభ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్, సిపి ఎమ్మెల్యేలు ఫోన్ చేసినా స్పందించడం లేదని.. ఫోన్లను ఎత్తడం లేదని ఆరోపించారు. కౌశిక్ రెడ్డి ఆరోపణలపై స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు కౌశిక్ రెడ్డి పలు అభివృద్ధి పనుల విషయాలను సభ దృష్టికి తీసుకువచ్చారని, కౌశిక్ రెడ్డి చెప్పిన వాటిని తప్పకుండా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

## దుబ్బ రాజన్న గుడిపై రాజకీయ క్రీనీడ

**మొదటి పేజీ తరువాయి...**సంకేతమా? అన్న సందేహాలు ప్రజల్లో పెరుగుతున్నాయి. ఇది ఒక సాధారణ పరిపాలనా తప్పిదం కాదు.. పాలనా బాధ్యతను విస్మరించిన ఉదాహరణ. దేవాలయాలు ప్రజల విశ్వాసాలకు కేంద్రాలు. అక్కడ జరిగే ప్రతి మార్పు, ప్రతి నిర్ణయం ఎంతో జాగ్రత్తగా తీసుకోవాల్సిన అవసరం ఉంది. అలాంటి స్థలాల్లో రాజకీయ ప్రభావాలు కనిపించడం.. పాలకవర్గ వైఖరిపై గంభీర ప్రశ్నలు లేవనెత్తుతుంది. మహాశివరాత్రి వంటి పవిత్ర సందర్భంలో జరిగిన ఈ పరిణామం, అధికారుల నిర్లక్ష్యంతో మరింత పెద్ద సమస్యగా మారింది. ఇది కేవలం ఒక గ్రామం లేదా ఒక ఆలయానికి సంబంధించిన విషయం కాదు.. భక్తి, సంప్రదాయం, పరిపాలన మధ్య సమతుల్యత కోల్పోతున్న సంకేతం.ఇకనైనా సంబంధిత అధికారులు మౌనం వీడి స్పందించాలి. వివాదాస్పద రంగులను తొలగించి ఆలయాన్ని సంప్రదాయ పద్ధతిలో పునరుద్ధరించాలి. భక్తుల మనోభావాలను గౌరవించడం మాత్రమే కాదు.. అది వారి కర్తవ్యం కూడా. లేదంటే, దేవాలయాల పవిత్రతను కాపాడాల్సిన అధికారులే వాటిని వివాదాల బాట పట్టిస్తున్నారన్న విమర్శలు మరింత తీవ్రంగా మారడం ఖాయం.

# సాంప్రదాయ "ఉగాది" ఉత్సవం

**మొదటి పేజీ తరువాయి...**ఉగాదిని జరుపుకుంటారు. ఇది కొత్త సంవత్సరం ప్రారంభం కావడంతో పాటు, వసంత ఋతువు ఆరంభ సమయం.

**ఉగాది 2026 తేదీ మరియు తిథి ...**

2026లో ఉగాది పండుగను మార్చి 19న జరుపుకుంటారు. హిందూ క్యాలెండర్ ప్రకారం చైత్ర మాసంలో శుక్ల పక్షం మొదటి రోజు అయిన చైత్ర శుక్ల ప్రతిపద నాడు ఈ పండుగ వస్తుంది. తెలుగు మరియు కన్నడ వర్గాలకు ఇది నూతన సంవత్సర ప్రారంభంగా పరిగణించబడుతుంది. హిందూ పురాణాల ప్రకారం, ఈ రోజు బ్రహ్మచే విశ్వ సృష్టితో కూడా ముడిపడి ఉంది. హిందూ క్యాలెండర్‌కు సంబంధించిన సాంప్రదాయ నమ్మకాల ప్రకారం, బ్రహ్మ ఈ రోజే విశ్వ సృష్టి ప్రక్రియను ప్రారంభించాడు, అందుకే ఉగాదికి ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఉంది.ఇతర ప్రాంతీయ నూతన సంవత్సర వేడుకలతో పాటే ఉగాదిని కూడా జరుపుకుంటారు.2026, మార్చి 19వ తేదీన, ఆ రోజు పూజను సాధారణంగా సూర్యోదయం తర్వాత ఉదయం నిర్వహిస్తారు.

**ఇలా మొదలవుతుంది....**

అభ్యంగ స్నానం -- తైల స్నానం: సూర్యోదయానికి ముందు ప్రధాన ఉగాది పూజ - ప్రధాన ఉగాది పూజ: ఉదయం సూర్యుడు ఉదయించిన తర్వాత పంచాంగ శ్రవణం -- నూతన సంవత్సర పంచాంగంలోని అంచనాలను చదవడం. ఆలయాలలో ప్రత్యేక సమావేశాలు కూడా నిర్వహిస్తారు, వాటిలో పూజారులు హిందూ క్యాలెండర్ ప్రకారం రాబోయే సంవత్సరానికి సంబంధించిన అంచనాలను చర్చిస్తారు.

**ఉగాది ముఖ్యమైన ఆచారాలు..**

అభ్యంగ స్నానం ఉగాది వేడుకలు ఉదయం సూర్యోదయానికి ముందే చేసే అభ్యంగ స్నానంతో ప్రారంభమవుతాయి. స్నానానికి ముందు శరీరానికి నూనె రాసుకుంటారు. ఈ నూనె స్నానం ఆత్మను శుద్ధి చేస్తుందని నమ్ముతారు. ఆ తర్వాత, కొత్త బట్టలు



ధరించడంతో ఆ రోజు మొదలవుతుంది.

**గృహాలను అలంకరించడం...**

అలంకరణలలో భాగంగా ఇళ్ల తలుపులు మరియు ప్రవేశ ద్వారాలకు మామిడి ఆకులను తోరణాలుగా కడతారు. మామిడి ఆకులు పవిత్రమైనవని, అవి ఇంటికి అదృష్టాన్ని మరియు సానుకూల శక్తిని తీసుకువస్తాయని నమ్ముతారు. ఈ పండుగను జరుపుకోవడానికి ఇళ్ల బయట నేలపై రంగోలి డిజైన్లను కూడా వేస్తారు.

**ఉగాది పచ్చడి...**

ఉగాది పండుగ యొక్క అత్యంత విశిష్టమైన సంప్రదాయాలలో ఒకటి ఉగాది పచ్చడి అనే ఒక ప్రత్యేకమైన వంటకాన్ని తయారు చేయడం. ఇది ఆరు విభిన్న రుచుల మిశ్రమం. ఈ వంటకంలోని ప్రతి పదార్థం మనం జీవితంలో ఎదుర్కొనే ఒక విభిన్నమైన భావోద్వేగాన్ని, అనుభవాన్ని సూచిస్తుంది. వేప పువ్వులు -- చేదు, విచారానికి ప్రతీక బెల్లం -- మాధుర్యం, ఆనందానికి ప్రతీక పచ్చి మామిడి - చురుకుదనం, ఆశ్చర్యాన్ని ప్రతిబింబిస్తుంది చింతపండు -- పులుపు, సవాళ్లకు ప్రతీక పచ్చి మిరపకాయ -- వేడి, కోపానికి ప్రతీక ఉప్పు -- సమతుల్యత మరియు అంగీకారం వంటకంలోని పదార్థాలు జీవితం అనేది విభిన్న అనుభవాల సమ్మేళనం అని, మరియు ప్రతి అనుభవం మానవులుగా మనం తీసుకునే మార్గానికి దోహదపడుతుందని గుర్తుచేస్తాయి.

**పంచాంగ శ్రవణం....**

పండుగలో మరో ముఖ్యమైన ఆచారం పంచాంగ శ్రవణం, ఇక్కడ పూజారులు లేదా వృద్ధులు హిందూ క్యాలెండర్ యొక్క రాబోయే సంవత్సరానికి సంబంధించిన అంచనాలను చదువుతారు. ఈ అంచనాలలో వర్షపాతం, వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థ మరియు మొత్తం శ్రేయస్సుపై సూచనలు ఉంటాయి. ఈ ఆచారం రాబోయే సంవత్సరానికి ఒక ముఖ్యమైన ఆధ్యాత్మిక మార్గదర్శి. ఈ పండుగలో భవిష్యవాణి ఒక ముఖ్యమైన అంశం, మరియు చాలా మంది పౌరులు ప్రత్యేకంగా ఆ భవిష్యవాణిని వినడానికి ఆలయ కార్యక్రమాలకు హాజరవుతారు.

**సాంస్కృతిక వేడుకలు...**

ఉగాది సాంస్కృతిక వేడుకలకు కూడా ఒక ముఖ్యమైన రోజు. ముఖ్యంగా తెలుగు మాట్లాడే ప్రజలు, నూతన సంవత్సరారంభాన్ని పురస్కరించుకుని సాంప్రదాయ కవితా పఠన కార్యక్రమాలను నిర్వహిస్తారు. పండుగ సమయంలో మామిడి పండ్లు ఎక్కువగా లభిస్తాయి కాబట్టి, సాంప్రదాయ పండుగ వంటకాలలో పులిహోర, బొబ్బట్లు లేదా హోళిగే మరియు మామిడి వంటకాలు ఉంటాయి. అంతేకాకుండా, రాబోయే సంవత్సరంలో శ్రేయస్సు, ఆరోగ్యం మరియు విజయాన్ని పొందాలనే ఆశీర్వాదం కోసం ప్రజలు విష్ణుమూర్తి, వెంకటేశ్వర స్వామి వంటి వివిధ దేవుళ్ళ, దేవతల ఆలయాలను దర్శించుకోవడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటారు.

**ఉగాది ఆధ్యాత్మిక ప్రాముఖ్యత...**

ఉగాదికి మరో కోణం దాని తాత్విక ప్రాముఖ్యత. ఈ పండుగ గడిచిన సంవత్సరం గురించి ఆలోచించేలా ప్రోత్సహిస్తూనే, భవిష్యత్తుపై ఆశను, ఆశావాదాన్ని ప్రేరేపిస్తుంది. కాలం చక్రాల వలె తిరుగుతూ, ఆనందాన్ని, సవాళ్లను రెండింటినీ తెస్తుందని ఇది ప్రజలకు గుర్తు చేస్తుంది. ఉగాది పచ్చడి యొక్క ప్రతీకాత్మకత ఈ ఆలోచనను సంపూర్ణంగా తెలియజేస్తుంది: జీవితం భావోద్వేగాల మిశ్రమం, మరియు ప్రతి అనుభవాన్ని సమతుల్యతతో, దృఢ సంకల్పంతో స్వీకరించడమే ముందుకు సాగడానికి కీలకం. దక్షిణ భారతదేశంలోని లక్షలాది మందికి మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రవాసులకు, ఉగాది కేవలం కొత్త క్యాలెండర్ సంవత్సరం ప్రారంభం మాత్రమే కాదు. ఇది పునరుద్ధరణ, కృతజ్ఞత మరియు కొత్త ఆరంభాల వాగ్దానానికి ప్రతీక అయిన వేడుక.

**అలాయలలో భక్తుల పుజలు,పంచంగ శ్రవణం**

**నారంబట్ల హరిప్రసాద్ శర్మ వేదపురోహితులు**

తెలుగు రాష్ట్రాల లో అత్యత సంప్రదాయబద్ధంగా జరిగే తొలి పండగ ఉగాది పల్లెలు పట్టణాలలో ఉగాది సందర్భంగా మహిళలు, చిన్నారులు ఇంట్లో వస్త్రాలను ధరించుకొని ఇంటి ముందు వల్ల నూతన సంవత్సరంను ఆహ్వానిస్తారు. సమీపంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంట్లో పిండి వంటలు చేసుకుని పండుగను జరుపుకుంటారు. ఆలయనికీ  అందరు వెళ్లి పంచాంగ శ్రవణన్ని అర్చకులు నిర్వహిస్తారు. రాశీ ఫలాలను తెలుసుకొని పంచాంగ శ్రవణంలో పాల్గొంటారు.



## అబాకస్ రాష్ట్రస్థాయి పోటీల్లో రైసింగ్ హైస్కూల్ విద్యార్థుల అద్భుత ప్రతిభ

**చురకలు ప్రతినిధి కోరుట్ల,మార్చి, 18 :** జగిత్యాల జిల్లాలోని కోరుట్ల కేంద్రంలో విశ్వం ఎడుటెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ స్టేట్ లెవెల్ ఫైనల్స్--2 పోటీలు ఘనంగా జరిగాయి.రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఈ పోటీల్లో రైసింగ్ హైస్కూల్ విద్యార్థులు తమ మేధస్సు,వేగం,గణిత నైపుణ్యాలతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.ఈ పోటీల్లో శుభశ్రీ రెడ్డి, కమల్ నాథ్, అర్షన్ దానియల్, వేద శ్రీ, రిశ్వంత్ రెడ్డి, యూసుఫ్ అలీ, షేజాన్ ఉద్దీన్, అలీఫా,




ఆనం, రుమెజా గోల్డ్ మరియు సిల్వర్ మెడల్స్ సాధించారు.వీరికి మెమెంటోలు , ప్రశంసాపత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు.రాష్ట్రస్థాయిలో చిన్నారులు సాధించిన ఈ విజయాలు తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు,పాఠశాల యాజ మాన్యానికి ఆనందాన్ని కలిగించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ కుడెల రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు లిఖిత, శహనాజ్ బేగం,మోహన్, ఉపాధ్యాయులు వెన్నెల, సుమయ్య, మమత, కవిత తదితరులు పాల్గొని విజేతలను అభినందించారు.విద్యతో పాటు మేధస్సు అభివృద్ధి పోటీల్లో విద్యార్థులు రాణించడం ఆనందదాయకమని, భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి విజయాలు సాధించాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించింది.

# అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**-మెట్‌పల్లి డీప్యూటిరెంజర్ బి అరుణ్ కుమార్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (18) :** అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని జగిత్యాల మెట్‌పల్లి డిప్యూటీరెంజర్ అరుణ్‌కుమార్ అన్నారు. ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో 99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం నిప్పు అడవికి ముప్పు కార్యక్రమన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే మానవహారం నిర్వహించి,పాఠశాల అవరణంలో అడవుల రక్షణ ప్రతిజ్ఞ చేశారు.అనతరం అదికారులు మాట్లాడుతు ఈసందర్భంగా అయన మాట్లాడుతు ప్రతిఒక్కరు అడవులు రక్షణ కోసం కృషి చేయాలన్నారు. అడవికి వెళ్లే పశువుల,గొర్రెల కాపరులు ,అటవీ ఉత్పత్తులను సేకరించే వారివల్ల అడవికి నిప్పు పెట్టడం వల్ల క్రమేణా అటవీ విస్తీర్ణం తగ్గిపోతోందన్నారు. దీనివల్ల ఏటా వర్షపాతం కూడా తగ్గిపోతోందన్నారు. అడవులకు నిప్పు పెట్టే వారిపై అటవీ చట్టాల ప్రకారం కఠిన చర్యలు ఉంటయన్నారు.వేసవి కాలంలో అడవిలో జరిగే అగ్ని ప్రమాదాలను నివారించడంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ రెంజర్ వి సురేష్ కుమార్, సెక్షన్ అదికారి సయ్యద్ ముస్తాక్ అలి,అటవీ బిట్ అదికారులు మదుసుధన్,ఎస్ ప్రదిప్, ఎ శ్రావణ్ కుమార్,ఎం ఎ రఫియె నయిం,సత్తర్, ఎం సాయిరాం,సిబ్బంది గణేష్, నాయకులు దోనికెన నారయణ, అరె రమేష్,ఉపాధ్యాయులు సత్యస్వామి, అనిల్,కోల రమేష్,విజయలక్ష్మి, విశ్వంత్,ముత్యం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అదనపు కట్నం కోసమే భార్యను హత్య చేసిన భర్త

**-నిందితున్ని అరెస్టు చేసిన పోలీసులు**

**-వివరాలు వెల్లడించిన మెట్ పల్లి డిఎస్పీ రాములు**



**చురకలు విలేకరి, కోరుట్ల, మార్చి 18 :** కోరుట్ల మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన గంధం వైష్ణవి(20) అనే వివాహిత హత్య కేసు నిందితుడైన వైష్ణవి భర్త హరిబాబును అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు మెట్ పల్లి డిఎస్పీ రాములు తెలిపారు. బుధవారం కోరుట్ల పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంధం వైష్ణవి (20) అనే మహిళ యూట్యూబ్లో విడియో తీస్తూ ఉండేదని, 10 నెలల క్రితం హరిబాబుతో పరిచయం ఏర్పడి అది ప్రేమగా మారిందని, హరిబాబు వైష్ణవిని వివాహం చేసుకుంటానని తన తల్లి లక్ష్మికి చెప్పడంతో ఆమె అభ్యం తరం వ్యక్తం చేసిందని తెలిపాడు. హరిబాబు తాను వైష్ణవి నే వివాహం చేసుకుంటానని చెప్పడంతో కుటుంబ సభ్యులు ఓప్పుకోకపోవడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని, అనంతరం హరిబాబు కోలుకున్న తర్వాత 2025 మే 29న వైష్ణవి, హరిబాబులు వెంకటాపూర్లోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రేమ వివాహం చేసుకొని వివాహ అనంతరం వైష్ణవి తండ్రి ఇంట్లోనే నివసించే వారని,కొంతకాలం అనం తరం హరిబాబు రూ.5లక్షల కట్నం కావాలని ఒత్తిడి చేయడంతో వైష్ణవి కుటుంబసభ్యులు మాదాపూర్లో రెండు గుంటల భూమి కొనుగోలు చేసి ఇచ్చారని,అనంతరం మరో రూ.5లక్షల కట్నం ఇవ్వాలని వైష్ణవిని మానసికంగా, శారీరకంగా వేధించారని తెలిపారు. ఈ వేధింపులకు హరిబాబు తల్లి లక్ష్మి, సోదరులు ఆనంద్,అశోక్‌లు ప్రేరేపించారని ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. మూడు నెలల క్రితం వైష్ణవి గర్భవతిగా ఉన్నప్పటికీ వేధించారని తెలిపారు. మార్చి 16న రాత్రి వైష్ణవి, హరిబాబుల మధ్య గొడవ జరిగిందని, మార్చి 17న తెల్లవారు జామున హరిబాబు తన భార్య వైష్ణవి నిద్ర ఉన్న సమయంలో కత్తితో దాడి చేసి గొంతు నులిమి హత్య చేశాడని,హత్య అనంతరం ఉదయం 6 గంటల సమయంలో హరిబాబు ఒంటరిగా ఇంటి నుండి బయటకు వచ్చి తన బైక్పై పారిపోయినట్లు తెలిపారు. 17న మార్చి సాయంత్రం నిందితుడు హరిబాబును పోలీసులు అదుపులోకి తీసుకొని తన వద్ద నుండి కత్తి, దుస్తులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.మిగితా నిందితు ల కోసం గాలింపు చేపడుతున్నామని మెట్ పల్లి డిఎస్పీ రాములు తెలిపారు.

## మొక్కజొన్న కేంద్రాలను
# ఏర్పాటు చేయాలి

**-కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ రమణ**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 18 :** మొక్కజొన్నకు మద్దతు ధర వస్తుందని రాష్ట్ర రైతాంగం పెద్ద ఎత్తున మొక్కజొన్న పంట పండిస్తే సకాలంలో ఏర్పాటు చేయాల్సిన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో దళారులు నమ్మి మోసపోయే అవకాశం ఉందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ అన్నారు. బుధవారం శాసనమండలిలో ఆయన మాట్లాడుతూ కొనుగోలు ఆలస్యం అవ్వడం వల్ల దళారులను నమ్మి రైతులు మోసపోయే అవకాశం ఉందని అన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన రాయికల్, సారంగాపూర్ మండలాల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, గ్రామాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## అభయాంజనేయస్వామి
# ఆలయంలో అన్నదానం



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 18 :** అన్నపూర్ణ అన్న ప్రసాద సేవా సమితి ఆధ్వర్యంలో అభయాంజ నేయస్వామి ఆలయంలో నిర్వహించే అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో బుధవారం 22వ వార్డు కౌన్సిలర్ అరవ లక్ష్మి ఏసిఎస్ రాజు దంపతులు పాల్గొని నిర్వహకులు మురికి రమణ చకినం ప్రసాద్ లను అభినందించారు. అన్ని దానాల్లోకి అన్నదానం చాలా గొప్పదని ఆకలితో ఉన్న వాని కడుపు నింపడం భగవంతునికి నైవేద్యం సమర్పించడంతో సమానమన్నారు. ప్రతి నెల అమావాస్య రోజున ఏదో ఒక దేవాలయ ప్రాంగణంలో నిర్వహించడం చాలా మంచి విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో తరగతి గదుల పరిశీలన



**చురకలు ప్రతినిధి కోరుట్ల మార్చి 18 :** ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని పలు పాఠశాలల్లో శిథిలావస్థలో ఉన్న తరగతి గదులను బుధవారం మునిసిపల్ కమిషనర్ డి. రవీందర్  మండల విద్యాధికారి గంగుల నరేశం పరిశీలించారు ఈ సందర్భంగా మండల పరిషత్ కటికవాడ ఐచీ అయోధ్యపట్నం పాఠశాలలు, జిల్లా పరిషత్ ఖాగజీపురా పాఠశాలలలో ఉన్న పాడైన తరగతి గదులను వారు సందర్శించి పరిస్థితులను సమీక్షించారు అనంతరం వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ శిథిలావస్థలో ఉన్న తరగతి గదులను కూల్చివేయడానికి ఇప్పటికే పరిపాలన అనుమతి లభించిందని తెలిపారు వాటి స్థానంలో నూతన తరగతి గదుల నిర్మాణానికి అవసరమైన అనుమతుల ప్రక్రియను పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షోగ్రాభి ప్రధానోపాధ్యాయులు ఇష్తికర్ అహ్మద్ నాగరాజు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం తహసిల్దార్ వరప్రసాద్ బదిలీ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (18) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో తాహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న వర ప్రసాద్ బుధవారం బదిలీ అయ్యారు.సివిల్ సప్లై నుండి డిప్యూటీ తహసిల్దార్ గా ఇబ్రహీంపట్నం మండలంలో తాహసిల్దార్‌గా విధులు చేపట్టి అదిలాబాద్ జిల్లాకు పూర్తిస్థాయి తాహసిల్దార్‌గా వెళ్లారు.పదోన్నతి పోంది బదిలీపైన వెళ్లిన తాహసిల్దార్‌ను పలువురు అభినందించారు.

## తెలుగు ప్రతిభ పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించిన తెడ్డు నశ్విత




**చురకలు ప్రతినిధి, కోరుట్ల మార్చి 18 :** జగిత్యాల జిల్లా మెట్టుపల్లి రెవిన్యూ డివిజన్‌లోని ఇబ్రహీంపట్నం మండలం కోమటి కొండాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని తెడ్డు నశ్విత (7వ తరగతి) తెలుగు ప్రతిభ పరీక్షల్లో జూనియర్ విభాగంలో ప్రథమ స్థానం సాధించారు ఈ పోటీల్లో అదే తరగతికి చెందిన ధ్యానవేణి ప్రజ్వ కూడా పాల్గొన్నారు ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా డి.ఈ.ఓ రాము నాయక్ బుధవారం నశ్వితకు మెమెంటో ప్రశంసాపత్రం అందజేశారు విద్యార్థినికి గైడ్ టీచర్‌గా తెలుగు ఉపాధ్యాయురాలు దురిశెట్టి నర్మదా మార్గదర్శనం చేశారు.ఈ విజయంపై ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారి (ఎం.ఈ.ఓ) బండారి మధు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. సుధారాణిఉపాధ్యాయులు అల్లకట్టు సత్యనారాయణ భద్రకంటి వేణుగోపాల్ గురుడు విశాల్ నర్మదా జ్యోత్స్న అంగన్వాడీ టీచర్లు స్వరూప సుమలత తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు.



# పులి సంచారంతో భయం గుప్పిట్లో ప్రజలు

**-పులిని బంధించి సురక్షితమైన ప్రాంతానికి తరలించాలి**

**-అదనపు కలెక్టర్‌ను కోరిన మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పీ చైర్పర్సన్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 18 :** జగిత్యాల జిల్లా కోడిమ్యాల మండలం గంగారాం తండాలో పులి భయం ఉద్ధృతమవుతుండగా, అటవీ అధికారుల నిర్లక్ష్యంపై చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆగ్రహం వ్యక్తం చేసారు.పులిని అటవీశాఖ అధికారులు వెంటనే బంధించి సురక్షితమైన ప్రాంతం తరలించాలని, బుధవారం జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ దావ వసంత,బిఆర్ఎస్ నాయకులతో కలిసి జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాజా గౌడ్కు వినతి పత్రం ఇచ్చారు. గత ఏడాది కాలంగా చొప్పదండి నియోజకవర్గంలోని కొడిమ్యాల మండలం,సిరిసిల్ల సిద్దిపేట భువనగిరి ప్రాంతాలలో,సంచరిస్తూ, సుమారు 20 దాకా పశువులను చంపి తిని,గత నాలుగు రోజులుగా కొడిమ్యాల ప్రాంతంలో తిరుగుతూ పశువులపై దాడులు చేస్తున్న పులి, మృతి చెందిన ఆవును తినడానికి వరుసగా రెండు రోజులుగా వస్తున్నప్పటికీ అధికారులు కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని సుంకె తీవ్రంగా మండిపడ్డారు.సీసీ కెమెరాల్లో పులి కదలికలు స్పష్టంగా రికార్డు అయినా, పులి సంచారం నిర్ధారణ అయినా కూడా అధికారులు కేవలం నామ మాత్రపు హాజరు చూపుతూ వెళ్లిపోతు న్నారని, అటు వెళ్లకండి అంటూ హెచ్చరించడం తప్ప భద్రతా చర్యలు ఏవీ కనిపించడంలేదని, విమర్శించారు. మృతి చెందిన ఆవులను ఎక్కడివి అక్కడే వదిలేయడం మరింత ప్రమాదకర పరిస్థితికి దారితీస్తోందని అయన ఆందోళన వ్యక్తం చేసారు.అవి కుళ్లి పోవడం వల్ల ఇన్ఫెక్షన్లు వ్యాపించే అవకాశం ఉండటంతో పాటు,కుక్కలు వాటిని తిని గ్రామంలోకి వస్తే వ్యాధులు ప్రబలే ముప్పు ఉందని హెచ్చరించారు. ఇక ఒకవైపు నీటి సమస్య,మరోవైపు పులి భయం కారణంగా రైతులు తమ పొలాలకు వెళ్లలేని పరిస్థితి నెలకొందని, పంటలకు నీరు పెట్టలేక పంటలు ఎండిపోతుండటంతో ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లుతోందని వాపోతున్నారు. ఇప్పటికైనా నామమాత్రపు చర్యలు మానుకుని పులిని వెంటనే పట్టుకుని ఈ ప్రాంతానికి పూర్తిస్థాయి రక్షణ కల్పిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు . ఈ కార్యక్రమంలో కొడిమ్యాల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్,జగిత్యాల పట్టణ బిఆర్‌యస్ అధ్యక్షులు అయిల్నేని వెంకటేశ్వర్ రావు ,యూత్ అధ్యక్షులు గడ్డం లక్ష్మా రెడ్డి, నాయకులు కొత్తూరి స్వామి, పవన్, నజీర్,ఆదిమల్లు,అజ్జు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి ఈద్గాలో రంజాన్ ఏర్పాట్ల పరిశీలన



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, మార్చి 18 :** ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే రంజాన్ పండుగను పురస్కరించుకుని, మెట్‌పల్లి లోని స్థానిక ఈద్గా వద్ద జరుగుతున్న ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, మార్కజీ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు అఖ్తర్ జానీతో కలిసి బుధవారం పరిశీలించారు.మార్కజీ ఇంతేజామి కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను వారు క్షుణ్ణంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ..రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందని తెలిపారు.ముఖ్యంగా కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రత్యేక చొరవ తీసుకుని ,గతంలో కంటే ఈ ఏడాది మరిన్ని ఎక్కువ నిధులు మంజూరు చేయిం చారని పేర్కొన్నారు.ముస్లిం సోదరులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నందుకు ఆయనకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు మరియు కమిటీ సభ్యులతో పాటు వైస్ చైర్మన్ ఓంకారి నవీన్,డిఈ నాగేశ్వర్, రాజశేఖర్, ?కౌన్సిలర్లు ఖాజా అజీమ్, రెబ్బాస్ మహేష్, బత్తుల నరేష్, పందిరి రమేష్, కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ అడ్వకేట్ రజాక్,కమిటీ సభ్యులు నదీమ్, ఖాలీద్, కలిమ్ జానీ,ఇంతియాజ్, రయిస్, కలీం బిల్డర్,చాంద్ తదితరులు పాల్గొన్నారు. ఈద్గా మైదానంలో పారిశు ద్ధ్యం, నీటి సౌకర్యం మరియు ఇతర మౌలిక వసతుల విషయంలో మున్సిపల్ సిబ్బందికి చైర్మన్ తగిన ఆదేశాలు జారీ చేశారు.

# అందరి ఆకలి తీర్చడమే లక్ష్యం

**-అమావాస్య అన్నప్రసాద వితరణ**



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, మార్చి 18 :** అందరి ఆకలి తీర్చాలన్నదే అమావాస్య అన్నప్రసాద వితరణ ద్వారా సనాతన ధర్మ ప్రచార సమితి అంతిమ లక్ష్యంగా పనిచేస్తుందని నిర్వాహకులు తెలిపారు.ఇందులో భాగంగా కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్‌నగర్ శ్రీ పంచముఖ హనుమాన్ ఆలయం ప్రాంగణంలో బుధవారం అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు సనాతన ధర్మ ప్రచార సమితి అమావాస్య అన్నప్రసాద సేవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు, దాతల సహకారంతో సుమారు 1000 మందికి పైగా భక్తులు,150 మంది దీక్షా పరులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ప్రశాంతమైన వాతావరణంలో భక్తి, శ్రద్ధలతో అన్నదానం నిర్వహించబడింది ముందుగా ఆలయ అర్చకులు దివాకర్ శర్మ వైదిక నిర్వహణలో గోపూజ అన్నపూర్ణమాత పూజలు నిర్వహించారు అనంతరం అన్నపూర్ణమాత ఆశీస్సులతో అన్నప్రసాద వితరణ చేపట్టారు. అమావాస్య రోజున పితృదేవతల తృప్తి కోసం చేపట్టిన ఈ కార్యక్రమం సమాజంలో సేవాభావాన్ని బలపరు స్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. అన్నప్రసాదం స్వీకరించిన భక్తుల ముఖాల్లో కనిపించిన సంతృప్తే తమకు నిజమైన ఆనందమని తెలిపారు ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ అన్నింటిలోకెల్లా ఉత్తమ మైనది అన్నదానం అని పేర్కొంటూ భవిష్యత్తులో ప్రతి అమావాస్య నాడు కోరుట్ల పట్టణంలోని వివిధ ప్రదేశాల్లో ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి సహకరిం చిన దాతలు, స్వచ్ఛంద సేవకులు, అర్చకులు మరియు నిర్వాహకులకు సనాతన ధర్మ ప్రచార సమితి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీనారాయణ తెడ్డు శ్రీజ విజయ్, సమితి అధ్యక్షుడు మంచాల జగన్ కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం,అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద సేవ కమిటీ చైర్మన్ వనపర్తి చంద్రమోహన్, కోశాధికారి మంచాల రమేష్, కమిటీ సభ్యులు,స్వచ్ఛంద సేవకులు పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రైతు ఐక్యవేదిక నాయకుల అరెస్ట్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (18) :** మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతు ఐక్యవేదిక పిలుపుమేరకు తెలంగాణ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు వెళ్లకుండా బుధవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో రైతు ఐక్యవేదిక నాయకులను ఇబ్రహీంపట్నం పోలీసులు ముందస్తు అరెస్టు చేసి సొంత పుచికత్ పైన వదిలివేశారు.అరెస్ట్ అయిన వారిలో రైతు ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు నల్ల రమేష్ రెడ్డి,బద్దం శ్రీనివాస్ రైతులు ఉన్నారు.

## విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేకమైన పండుగ ఉగాది



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 18 :** విశ్వబ్రాహ్మణులకు ఉగాది పండుగ ప్రత్యేకమని చెప్పవచ్చు ఉగాది ముందు అమావాస్య రోజున గృహాలంకరణ తోపాటు తీగదారి, గోగుపూలతో వేసిన పందిరిలో తమ ఇష్టదేవత లైన విశ్వకర్మ భగవాన్, బ్రహ్మంగారు, మహమ్మాయిచండి చిత్రపటాల నుంచి,పంచాంగం,పనిముట్లు ముందుంచి అఖండ దీపం వెలిగించి భక్తిశ్రద్ధల తో పూజలు నిర్వహిస్తారు. దేవతలకు "పడి"ని మఱ్ఱి ఆకుల్లో మహా నైవేద్యంగా సమర్పిస్తారు. మోదుగ ఆకుల విస్తార్లలో ఏక భుక్తం చేస్తారు.ఉగాది రోజు ప్రత్యేక పూజలు, షడ్రుచుల పచ్చడి,ప్రత్యేక నైవేద్యం పంచాంగ ఫలితాలు, మహాహారతి సమర్పణ అనంతరం అఖండ దీపం, దేవతామూర్తుల చిత్రపటాలను కదిలించి పండుగ జరుపుకొని తిరిగివృత్తిపనులుచేపడతారు. దీనిలో భాగంగా బుధవారం విశ్వబ్రాహ్మణులు ఉగాది పరాభవ నూతన సంవత్సరాది పర్వదినాన్ని వెల్గటూర్ మండలంలో ఘనంగా జరుపుకున్నారు.

## గాయత్రి జ్ఞానమందిర అభివృద్ధికి సహకారం అందిస్తాం

**-జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్**




**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 18 :** ఆధ్యాత్మిక సేవలో పుణితమవుతున్న శ్రీ విశ్వ గాయత్రి పరివార్ సేవలు అభినందనీయమని జగిత్యాల బల్దియా చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ కొనియాడారు. బుధవారం శ్రీ విశ్వ గాయత్రి పరివార్ గురూజీ అశోక్ గుప్తా పర్యవేక్షణలో కొమురవెల్లి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమావాస్య గాయత్రి మహా యజ్ఞం లో చైర్మన్ వాణి శ్రీనివాస్, మహిళ కౌన్సిలర్ లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నూతనం గా ఎన్నికైన చైర్పర్సన్, కౌన్సిలర్లను వేద ఆశీర్వాదం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. కళాశ్రీ గుండేటి రాజు, గొల్లపెల్లి శ్రీరాములు గౌడ్, గాయకుడు తెల్ల మురళి మధు, కౌన్సిలర్లు దయాల చంద్ర కళ శంకర్, బొల్లారపు స్వప్న, బడుగు పద్మ రాజేందర్, సిరిపురం శ్రీలత శ్రీనివాస్, నాగరాజు, అరవ లక్ష్మీ రాజు, నాగభూషణం, ఎల్లా గంగారాజం, నాగేంద్ర చారి, అమర్నాథ్, మల్లేశం, కొమురవెల్లి లక్ష్మీ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఈదుల్ ఫితర్ నమాజ్ కోసం పూర్తిస్థాయిలో ఏర్పాట్లు

**-సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఎంఐఎం నేత గులాం అహ్మద్ హుస్సేన్**

**-సాలెహ్ నగర్ ఈద్గా వద్ద ఏర్పాట్లను పరిశీలించిన సుడా చైర్మన్, సి.పి, మున్సిపల్ కమిషనర్.. ఎంఐఎం, కాంగ్రెస్ నేతలు**



**కరీంనగర్, కొత్తపల్లి మార్చి 18 :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఆచరించే ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ ఏర్పాట్లను ప్రభుత్వ పరంగా నగరంలోని అన్ని ఈద్గాలలో ప్రభుత్వపరంగా ఏర్పాట్లను పూర్తిస్థాయిలో చేస్తున్నట్లు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం పోలీసు కమిషనర్ గౌష్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు అంజన్ కుమార్, ట్రైనీ ఐపీఎస్ సోహం, రూరల్ ఏసీపీ విజయ్ కుమార్, ఎంఐఎం కాంగ్రెస్ కార్పొరేటర్లతో కలిసి ఆయన రేకుర్తి సాలెహ్ నగర్ చేరుకొని ఏర్పాట్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈద్-ఉల్-ఫితర్ రమజాన్ నమాజ్ ఆచరించేందుకు సుమారు 25వేల మంది పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు తరలిరానున్న నేపథ్యంలో ప్రభుత్వపరంగా చేస్తున్న ఏర్పాట్లు, వసతులు అందరికీ సౌకర్యవంతంగా చేశామని చెప్పారు. గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ నగరంలోని అన్ని ఈద్గాల వద్ద ఎంఐఎం పార్టీ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వపరంగా ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందువల్ల అధికారులు నమాజ్ ఆచరించేందుకు వచ్చే వృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేయాలని, షామియానాలతోపాటు త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. ఒకవేళ వర్షం కురిసే సూచన ఉంటే వాటర్ ప్రూఫ్ టెంట్లను సైతం అందుబాటులోకి తేవాలని అధికారులను కోరారు. ప్రత్యేకంగా ఆర్టిసి వర్క్ షాప్ వరకు సౌండ్ సిస్టం వినిపించేలా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పరంగా సకల ఏర్పాట్లను చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులు శ్రీధర్ బాబుకు, పొన్నం ప్రభాకర్లకు, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి కి, గులాం అహ్మద్ కృతజ్ఞతలు తెలిపారు. ట్రాఫిక్ ఏర్పాట్లపై పోలీసు అధికారులతో, సిపి గౌష్ ఆలం సమీక్ష నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం నేతలు సయ్యద్ బర్కత్ అలీ, అబ్బాస్ సమీ, ఎంఐఎం పార్టీ కార్పొరేటర్లు మొహసీన్ మొహియుద్దీన్, మాజిద్ హుస్సేన్, సయ్యద్ బియబాని ఇబ్రహీం, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, రేకుర్తి కార్పొరేటర్ మాధవి కృష్ణ గౌడ్, ఎంఐఎం నాయకులు నాయకులు బాబుజానీ, సురేష్, రాజు, షబ్బీర్, యాఖుబ్, మజారోద్దీన్, కాంగ్రెస్ నాయకులు ఇక్రామ్ సికిందర్, ఇమ్రాన్, వసీం, తదితరులు పాల్గొన్నారు.



# ఈద్ కా తోఫాను పంపిణీ చేసిన ఎఏంసి చైర్మన్

**-ఇద్ కా తోఫా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సబేర బేగం గౌస్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 18 :** ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలో రంజాన్ కానుకగా ముస్లిం పేద మహిళలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాంప్రదాయాలకు అనుగుణంగా ఈద్ ముబారక్ ఈద్ కా తోఫా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ చైర్మన్ షేక్ గౌస్ , నారాయణపూర్ ఉప సర్పంచ్ మధు సుధన్ నారాయణపూర్ వార్డు మెంబర్ షేక్ సమద్ ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దొమ్మాటి రాజు తదితరులు పాల్గొన్నారు. బండలింగం పల్లి గ్రామంలో రంజాన్ కానుకగా ముస్లిం పేద మహిళలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇద్ ముబారక్ ఈద్ కా తోఫా పంపిణీ చేశారు.ఇట్టి కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రమేష్ గౌడ్,ముస్లిం కమిటీ చైర్మన్ దావల్ భాయ్, యూసుఫ్ భాయ్, ఇమామ్ భాయ్,వహీద్ , సాదిక్ రామాలయ కమిటీ వైస్ చైర్మన్ కొత్తపల్లి బాలరాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

# లేబర్లకు న్యాయం లేకుండా వేధింపులు



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ మార్చి 18 :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం హైదరాబాద్ లోని టంగుటూరి అంజయ్య కార్మిక సంక్షేమ భవనంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ కమీషనర్ పమేలా సత్పతికి కార్మికుల తరఫున వినతి పత్రం సమర్పించారు. కార్మికుల ఆరోపణల ప్రకారం, పెద్దపల్లి లేబర్ ఆఫీసర్ హేమలత ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్థిక సహాయాన్ని అడ్డుకుంటున్నారని చెబుతున్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన బెనిఫిట్ బిల్లులను వరుసగా తిరస్కరిస్తూ, అనవసరంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు వాపోతున్నారు. ఈ అంశంపై ఇప్పటికే ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి మార్పు కనిపించలేదని పేర్కొన్నారు. అధికారులు మందలించినా కూడా పరిస్థితి మారలేదని, కార్మికుల తరఫున మాట్లాడిన వారిపై మంథనిలో డ్యూటీ చేస్తున్న సమయంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు సహా పలు తప్పుడు కేసులు నమోదు చేశారని ఆరోపిస్తున్నారు. దీంతో కార్మికుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో కార్మికులకు రావాల్సిన హక్కులు, ప్రయోజనాలు అందకుండా అడ్డంకులు సృష్టిస్తున్న లేబర్ ఆఫీసర్ హేమలతను తక్షణమే బదిలీ చేయాలని, కార్మికులకు న్యాయం చేయాలని దళిత బహుజన లేబర్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బొంకూరి కైలాసం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవత వెలుగు అవార్డు గ్రహీత దార మధు పాల్గొన్నారు.

## తండ్రి మరణం..పుట్టెడు దు:ఖంలో కన్నీటితో పది పరీక్ష రాసిన కొడుకు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 18 :** రాజన్న సిరిసిల్ల జిల్లా లో జరిగిన హృదయ విషాదకర సంఘటన ఇది ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మంగళవారం అర్ధరాత్రి గుండెపోటుతో చికిత్స పొందుతూ బిజెపి నాయకులు సందుపట్ల రాజిరెడ్డి (44) మృతిచెందాడు.రాజిరెడ్డికి బుధవారం మద్యాహ్నం అంత్యక్రియలు జరగాల్సి ఉంది.అయితే ఈ దు:ఖాన్ని దిగమింగుకొని ఆయన కొడుకు అక్షిత్ రెడ్డి పదోతరగతి పరీక్షకు హాజరయ్యాడు.ఈ విషాదకర సంఘటన ప్రతి ఒక్కరినీ కలిచివేస్తోంది.తండ్రి మరణించిన పుట్టెడు దు:ఖంలో కూడా,తన భవిష్యత్తు కోసం కన్నీళ్లతో ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి పరీక్షాకేంద్రానికి వచ్చి ఆ విద్యార్థి.. తన సహచర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారని స్థానికులు అంటున్నారు .

## గ్రామ పంచాయతీ రికార్ధులపై విచారణ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 18 :** ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామంలో 2014 నుండి 2019 వరకు విధులు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి ఐ.సంజీవ్ రెడ్డి 2019నుండి 2021వరకు పంచాయతీ కార్యదర్శి ఎస్.రాజు విధులు నిర్వహించిన సమయములో ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీకి సంబందించిన రికార్ధులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇవ్వలేదని దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రాజన్నపేట గ్రామానికి చెందిన భారతీయ కిసాన్ సంగ్ రాష్ట్ర నాయకులు ధ్యాప దేవయ్య గ్రామస్తులు కొందరు జిల్లా కలేక్టర్‌కు సోమవారం జరిగిన ప్రజావాణి లో పిర్యాదు చేశారు.వారి పిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఎంపిఓ జోగం రాజు ను విచారణకు ఆదేశించారు వారి ఆదేశాల మేరకు బుధవారం ఎంపివో జోగం రాజు రాజన్నపేట గ్రామపంచాయతీలో రికార్డులను పరిశీలించారు.ఇట్టి విచారణలో స్థానిక పంచాయతీ కార్యదర్శి రవి పిర్యాదు దారు ధ్యాప దేవయ్య లు పాల్గొన్నారు.అట్టి రికార్డులను గ్రామపంచాయతీ కి అప్పజెప్పాలని లేకుంటే పంచాయతీ కార్యదర్శులను ఉద్యోగాల నుంచి డిస్మిస్ చేయాలని ధ్యాప దేవయ్య విచారణకు వచ్చిన ఎంపివో రాజుకు లిఖితపూర్వకంగా పిర్యాదు చేశారు.

## ప్రోటోకాల్ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ (మంథని) మార్చి 18 :** మహిళ కౌన్సిలర్ ను అవమానించి ప్రోటోకాల్ ఉల్లంఘించిన వారి పైన చర్యలు తీసుకోవాలని మంథని మున్సిపల్ 6వార్డు కౌన్సిలర్ పోతర బోయిన శ్రీలత క్రాంతి కుమార్ బుధవారం లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీని కలిసి వినతిపత్రం సమర్పించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఇటీవలే మేము ప్రాతినిధ్యం వహించే బోయిని పేట వార్డులో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు కనీసం సమాచారం అందించకుండా ప్రత్యేక పారిశుద్ధం కార్యక్రమం నిర్వహించారని, ప్రోటోకాల్ ఉల్లంఘించి బీసీ మహిళ ప్రతినిధిని అవమానపరిచారని పేర్కొన్నారు. ప్రోటోకాల్ ఉల్లంఘించకుండా చూసుకునే ఆదేశాలు మున్సిపల్ సంబంధిత అధికారులకు ఇవ్వాలని ఆమె కోరారు.

# బ్లాక్ మెయిల్ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ కౌశిక్ రెడ్డి

**-హుజురాబాద్ నియోజకవర్గంలో కౌశిక్ ఆగడాలకు కళ్లెం వేస్తున్నందునే సీపీపై దుష్ప్రచారం**
**-సీపీ ముస్లిం కాబట్టే కావాలని బీఆర్ఎస్ పార్టీ టార్గెట్ చేస్తోంది..?**
**-ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్**



**కరీంనగర్, మార్చి 18 :** సమాజ హితం కోసం, కుల, మతాలకతీతంగా అహర్నిశలు పని చేస్తున్న కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలంపై, హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, అసెంబ్లీ సాక్షిగా చేసిన వ్యాఖ్యలు అబద్దాలని,సిపిపై ఆరోపణలు చేస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బ్లాక్ మెయిలర్ అని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్,ఒక ప్రకటనలో బురువారం వ్యాఖ్యానించారు. కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను, ముస్లిం సమాజం పక్షాన, ప్రజల పక్షాన పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. వీణవంకలో సమ్మక్క సారక్క జాతర అంశంపై, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఎంతటి వారైనా,చట్టం ఎవరికి చుట్టం కాదని నిరూపించిన సమర్థవంతమైన అధికారి గౌస్ ఆలంపై కక్షగట్టి,ఆయన ముస్లిం కాబట్టి కౌశిక్ రెడ్డి,బిఆర్ఎస్ నేతలు కలిసి టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పదవిని అడ్డం పెట్టుకొని కౌశిక్ రెడ్డి,ప్రజలపై చేస్తున్న దౌర్జన్యాలు,అవినీతి, అక్రమాలు, చీకటి దందాలను ఉక్కు పాదంతో, సిపి అణచి వేస్తున్నారనే కారణంగా,తన అక్రమ దందాకు సహకరించడం లేదని, పనిగట్టుకుని,మానవతకు మారుపేరైన సీపీపై,ఆధారాలు లేని విమర్శలు చేస్తున్నాడని మండిపడ్డారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆపార్టీ నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని ,భూ ఆక్రమణలు చేసి,స్థానికులను భయభ్రాంతులకు గురిచేసి జైలుకు వెళ్లి వచ్చారని,ఒకఎమ్మెల్యే,మాజీ మంత్రి అనుచరులు దేశం విడిచి వెళ్లిన సంఘటనలను గుర్తు చేశారు. సీపీపై ఆరోపణలు చేయించినంత మాత్రన కౌశిక్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు కడిగిన ముత్యంలా మారిపోరని ఎద్దేవాచేశారు.కరీంనగర్ పౌర సమాజం కుల,మతాల కతీతంగా కరీంనగర్ సిపికి అండగా,మద్దతుగా నిలుస్తుందన్నారు.తక్షణమే బిఆర్ఎస్ పార్టీ పెద్దలు స్పందించి కౌశిక్ రెడ్డి లాంటి బ్లాక్ మెయిలర్లను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు.రెండు పర్యాయాలు ముస్లింల ఓట్లతో బీఆర్ఎస్ పార్టీ గెలిచిందని గుర్తు చేశారు.గంగాజమున తహజీబ్ను కాపాడే పనిలో కేసీఆర్, కేటీఆర్ ఉంటే, ముస్లింలను కులం పేరుతో దూషిస్తూ, కౌశిక్ రెడ్డి పార్టీని బద్నాం చేస్తున్నాడని దుయ్యబట్టారు. కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కరీంనగర్ సీపీకి భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో కౌశిక్ రెడ్డి చేస్తున్న అవినీతి,అక్రమాలను, చేసిన లీలలను అన్ని ఆధారాలతో సహా బయటపెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

# కమిషన్లకు కక్కృతి పడి చెక్ డాంలా నిర్మాణం

**-ఇసుక దోచుకు పోయేందుకే చెక్ డాంల నిర్మాణం**
**-సన్న బియ్యం అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే**
**-155 కోట్ల రూపాయలు సన్న వడ్లకు బోనస్ అందించిన ఘనత మాదే**
**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ మార్చి 18 :** తెలంగాణ రాష్ట్రంలో మాట ఇచ్చి మనమతిప్పని ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.బుధవారం అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి చంద్ర శేఖర్‌రావు ఎన్నికలకు ముందు వచ్చి 100 లేదా 200రూపాయల బోనాసి స్తామని ప్రజలకు కలబొల్లి మాటలు చెప్పి నా వ్యక్తి కెసిఆర్ అని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గం, హుజురాబాద్, ధరంపురి,నియోజకవర్గాలలో ఏ నియోజకవర్గానికి వచ్చిన రైతులకు బోనస్ ఇచ్చింది చూపిస్తామని పేర్కొన్నారు.గతంలో అధికారంలో ఉన్న సమయంలో 2004- 9 మధ్యకాలంలో రైస్ మిల్లర్లలో ఓపెన్ మార్కెట్ ఏర్పాటు చేసి రైస్ మిల్లర్లను పక్కదారి పట్టించి రేషన్ బియ్యాన్ని రీసైకిలింగ్ చేసింది గత ప్రభుత్వంలోనే అన్నారు. 155 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేసిన ఘనత కాంగ్రెస్ దేని అన్నారు.చెక్ డ్యాముల డిజైన్ సరిగా లేక కమిషన్ల కోసం కక్కుర్తి పడి నాసిరకం పనులతో 2014 నుండి 23 వరకు నిర్మించిన చెక్ డ్యాములు ఎండాకాలంలో నిర్మాణం చేపడితే వర్షాకాలంలో కూడిపోయాయని అన్నారు.కేవలం ఇసుకను ఎత్తుకు పోయేందుకే చెక్ డ్యాముల నిర్మాణం చేపట్టారని పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా మానేరులు నదులపై ఎక్కడ నిర్మాణం చేపట్టిన నాసిరకం పనులేనని పేర్కొన్నారు. వేల కోట్ల రూపాయలను గత ప్రభుత్వం నీళ్ల పాలు చేసిందని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లు అంటూ పెద్ద పెద్ద మాటలు చెప్పి ఒక్కరికి ఇచ్చిన దాఖలాలు లేవని ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి హ్యాంలో ఒకరికి 5 లక్షల రూపాయల చొప్పున ఇస్తూ ప్రతి నిరుపేదకు డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వాన్ని దేని అన్నారు. శ్రీధర్ బాబు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో ఈ రాష్ట్రంలో దాదాపు నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పు 4 లక్షల 50వేల ఇండ్లు 22,500 కోట్ల రూపాయలతో119 నియోజక వర్గాలలో పార్టీలకు అతీతంగా3500 ఇల్లు ఈ దేశంలోనే ఇచ్చిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. రేషన్ కార్డులు, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మాది అన్నారు. బై ఎలక్షన్ లతోపాటు సర్పంచ్ ఎలక్షన్ మున్సిపల్ ఎలక్షన్లలో ఘోరపరాజయం పొందాలని గుర్తు చేశారు. మహిళలకు జీరో వడ్డీ 2025 వరకు జమ చేసామన్నారు.గ్రూపు మహిళలకు 11రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని సైతం తొలగించిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు.వందల కుటుంబాలు రోడ్లమీదకి వచ్చాయని అన్నారు. తిరిగి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో మంత్రి సీతక్క సహకారంతో మహిళలకు ఇన్సూరెన్సు కల్పించామని ఈ రాష్ట్రంలో180 కోట్ల రూపాయలు శ్రీనిధి లింకేజీ రెండు లక్షల రూపాయల వరకు మరణం పొందితే ఇన్సూరెన్స్ వచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. యాక్సిడెంట్ ఎత్తుకు ఆ కుటుంబానికి 10 లక్షల రూపాయలు వచ్చేలా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. దేశంలో ఈ రాష్ట్రంలో డ్వాక్రా మహిళలకు ఇన్ని సౌకర్యాలు కల్పించిన ప్రభుత్వాలు ఏవి లేవని తెలిపారు.ఇందిరా మహిళా క్రాంతి మహిళ శక్తి దాదాపు 1000 బస్సులు డ్వాక్రా సంఘాలను భాగస్వామ్యం చేసి వారికి రుణాలు అందించి చేయూత నందించమన్నారు.

# రైతుల ధర్నా రాస్తా రోకోతో ఉద్రిక్తత

**చురకలు ప్రతినిధి కోరుట్ల మార్చి 18 :** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం చిన్నమెట్‌పల్లి గ్రామ శివారులో బుధవారం రైతులు రోడ్డెక్కి ధర్నా రాస్తారోకో నిర్వహించారు గ్రామంలో నిర్మాణంలో ఉన్న రైస్ మిల్ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్



చేస్తూ రైతులు రహదారిపై బైఠాయించారు.ఇదిలా ఉండగా రైస్ మిల్ నిర్మాణం వల్ల తమ కులవృత్తికి నష్టం జరుగుతుందని పేర్కొంటూ వారం క్రితం గీత కార్మికులు ఆందోళన చేపట్టడంతో పనులు నిలిచిపోయాయి ప్రస్తుతం రైతులు రంగంలోకి దిగడంతో రైస్ మిల్ పనులను కొనసాగించాలని పట్టుబడుతున్నారు ఈ పరిణామాలతో గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది.

## మాల సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మార్చి 18 :** తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో బుధవారం పోచమ్మ బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు.నుస్తులాపూర్ పాత గ్రామంలోని పురాతన పోచమ్మ ఆలయంలో ప్రతి ఏడాది ఆనవాయితీగా మాలలు పోచమ్మ బోనాలు నిర్వహిస్తారు.ఈ వేడుకల్లో మాల సంఘం పురుష, మహిళా సంఘాల నాయకులు, మాలలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నవోదయ ఫలితాల్లో చల్లూరు విద్యార్థుల ప్రభంజనం



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 18 :** జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షా ఫలితాల్లో కరీంనగర్ జిల్లా చల్లూరు ప్రైవేట్ అల్ఫ్రెడ్ నోబెల్ స్కూల్ చెందిన విద్యార్థులు ఘనవిజయం సాధించారు. స్థానిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న గుంపుల శ్రేయాన్,గంజి శివగణేష్ లు ప్రతిభ కనబరిచి నవోదయ సీట్లు దక్కించుకున్నారు.జిల్లా స్థాయి ర్యాంకుల్లో శ్రేయాన్ 36వ ర్యాంకు సాధించగా,శివగణేష్ 54వ ర్యాంకు కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.ప్రిన్సిపల్ మనోజ్ మాట్లాడుతూ..విద్యార్థుల కఠోర శ్రమ, ఉపాధ్యాయుల శిక్షణ వల్లే ఈ విజయం సాధ్యమైందని పాఠశాల ప్రతినిధులు పేర్కొన్నారు.అత్యంత పోటీతో కూడుకున్న ఈ పరీక్షలో ఉత్తమ ర్యాంకులు సాధించి పాఠశాలకు,తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తెచ్చిన విద్యార్థులకు,వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

## పాఠశాలలో ఉగాది వేడుకలు




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (18) :** జగిత్యాల ఇబ్రహింపట్నం మండలం గోదుర్,తిమ్మపుర్, తిమ్మపుర్ తండ, యామపుర్, ఫకీర్ కోండాపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కేశాపుర్, కోజన్ కోత్తుర్, వర్షకోండ, కోమటికోండాపుర్, అమ్మకపెట్, డబ్బ, ఇబ్రహింపట్నం గ్రామలలో బుధవారం ఉగాది వేడుకలు పాఠశాల లో సాంప్రదాయ బద్దం గా నిర్వహించి ఉగాది పచ్చడి ని పంపిణీ చేశారు. విధ్యర్డులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు ప్రధమ లబ్ధిదారుడు మూగల సంజీవరెడ్డి మృతి



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మార్చి 18 :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక రైతు బంధు పథకం ద్వారా లబ్ధి పొందిన హుజురాబాద్ నియోజకవర్గం ధర్మరాజులపల్లి గ్రామానికి చెందిన ఆదర్శ రైతు మూగల సంజీవరెడ్డి అనారోగ్యంతో తన స్వగృహంలో బుధవారం సాయంత్రం మృతి చెందారు. ధర్మరాజులపల్లి గ్రామంలో రైతులను చైతన్యవంతం చేయడంలో ఆయన ముఖ్య భూమిక పోషించారు. రైతు బంధు పథకం ప్రధమంగా హుజురాబాద్ మండలం చెల్పూరు గ్రామపంచాయతీ పరిధిలో 2018లో అట్టహాసంగా వేలాది మంది రైతుల సమక్షంలో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా ప్రారంభం కాగా.. మొట్టమొదట రైతు బంధు చెక్కును మూగల సంజీవరెడ్డి అందుకోవడం గమనార్హం. తన స్వగ్రామంలో రైతులను సంఘటితపరిచి సహకార రంగంలో ధాన్య ఉత్పత్తి సహకార సంస్థలు నెలకొల్పడంలో ప్రత్యేక చొరవ చూపారు. ప్రస్తుతం ఆ గ్రామంలో రైతులు సహకార సంఘంగా ఏర్పడి విత్తన ఉత్పత్తి సంస్థను విస్తరించడంలో కృషి చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయన 1981 ముందు మేజర్ గ్రామపంచాయతీ ఉప్పల్ వార్డు మెంబర్గా, ఆ తర్వాత ఉప్పల్ గ్రామపంచాయతీ నుండి విడిపోయి ప్రత్యేక గ్రామ పంచాయతీగా ధర్మరాజు పల్లె ఏర్పడినప్పుడు మూగల సంజీవరెడ్డి ప్రధమ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఆదర్శవంతమైన గ్రామంగా నిలవడంలో మూగల సంజీవరెడ్డి క్రియాశీలమైన పాత్ర పోషించారు ధర్మరాజుపల్లె లో సహకార విత్తన ఉత్పత్తి సంస్థ వ్యవస్థాపకులు గా ఉండి రైతులను ఏకతాటిపైకి తీసుకువచ్చారు. 95 ఏళ్ల మూగల సంజీవరెడ్డి మృతి పట్ల మాజీ మంత్రి పెద్దిరెడ్డి, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి, మాజీ మంత్రి కెప్టెన్ లక్ష్మీ కాంతారావు, హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లతో పాటు, రెడ్డి సంఘం రాష్ట్ర నేత పోరెడ్డి శంతన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరు స్వామి రెడ్డి, టిఆర్ఎస్ నేత ఎడవెల్లి కొండారెడ్డి, మాజీ ఎంపిటిసి దండ విక్రం రెడ్డి తదితరులు ప్రగాఢ సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

# మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ వేడుకలు





**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మార్చి 18 :** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం హుజురాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన దావత్ - ఎ - ఇఫ్తార్ విందులో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ రంజాన్ మాసం ఒక పండుగ మాత్రమే కాదని, విలువలను గుర్తుచేసే పవిత్ర మాసం అని అన్నారు. నెల రోజులపాటు ఆత్మశుద్ధితో పరులకు సహకారం అందిస్తూ అందరితో సత్సంబంధాలను కొనసాగించడమే రంజాన్ మాసం పవిత్రత అని ఈ తన సందేశంలో పేర్కొన్నారు. హుజురాబాద్ పట్టణంలో ముస్లిం సోదరులతో కలిసి 'దావత్-ఏ-ఇఫ్తార్' వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ ఇఫ్తార్ విందులో జామే మస్జిద్ ఈద్గా, ఖబ్రస్తాన్ మేనేజ్ మెంట్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్, మస్జిద్ - ఎ - బషీర్ అధ్యక్షుడు షేక్ ఫయాజ్, మున్సిపల్ కౌన్సిలర్స్, ముస్లిం మత పెద్దలు ముఫ్తీ అమీర్ బాబా, హాఫీజ్ ఇమ్రాన్ బేగ్, మైనారిటీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జమియతుల్ హుఫ్ఫాజ్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సామాగ్రి పంపిణీ





**చురకలు ప్రతినిధి,కరీంనగర్ మార్చి 19 :** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ధనికులతో సమానంగా పేదల ముఖాల్లో పండుగ పూట పండుగ సంతోషాలు వెల్లి విరియాలని ఈ దృఢమైన సంకల్పంతోనే పేదలకు వంట సామాగ్రిని పంపిణీ చేసినట్లు డాక్టర్ అబ్దుల్ ఖుద్దూస్ అన్నారు. బుధవారం నాకా చౌరస్తాలో జమియతుల్ హుఫ్ఫాజ్ కార్యాలయంలో నెలవారీ సమావేశం అధ్యక్షుడు హాఫిజ్ మంఖబాత్ శాఖాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో మస్జిద్ లలో పని చేస్తున్న ఇమాం లకు, వారి కుటుంబ సభ్యులకు పండుగ బట్టలతో పాటు ఈద్ ప్యాక్ లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ అబ్దుల్ ఖుద్దూస్, హాఫిజ్ జియావుల్లాహ్ ఖాన్ లు మాట్లాడుతూ ధనికులపై పేదలకు హక్కు కల్పించి నటువంటి ఏకైక ధర్మం ఇస్లామని రంజాన్ మాసంలో పేదవాళ్లకు ఆకలి తీర్చడానికి బియ్యం పప్పు నూనెలు పిండి తదితర వంట సామాగ్రిని పంపిణీ చేశామని కొందరికి నగదు తో పాటు దుస్తులను పంపిణీ చేశామని తెలిపారు. ఎవరైతే అల్లాహ్ వారిని వారికి స్వర్గ భోజనాలను అందజేస్తాడని, ఎవరైతే పవిత్ర రంజాన్ మాసంలో పేదవారికి బట్టలు పంపిణీ చేస్తారో అల్లా వారి కోసం స్వర్గ దుస్తులను అందజేస్తారని మహనీయ మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం పేర్కొన్నారని చెప్పారు. అందుకే పవిత్ర రంజాన్ మాసంలో ధారుల్ ఖైర్ వారి సహకారంతో సహకారంతో ఇమామ్ ల కుటుంబ సభ్యులకు బట్టలు పంపిణీ చేసి వారి జీవితాల్లో సుఖ సంతోషాలు వెలివిర్యాలని అల్లాహ్ ను ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జమీయతుల్ హుఫ్ఫాజ్ బాధ్యులు హాఫిజ్ వసిముద్దీన్, మౌజ్జమ్ హుస్సేన్, హాఫిజ్ సయ్యద్ రిజ్వాన్, ఫరీదుద్దీన్ అంజత్, దారుల్ ఖైర్ సామాజిక కార్యకర్తలు నజీబ్, అహ్మద్ అల్ జైది, ఆమెర్ అల్ జైది, అజీమ్ ఖాన్, అబ్దుల్ వసి తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ సీట్లు సంపాదించిన విద్యార్థులకు ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి,కోరుట్ల,మార్చి 18 :** నవోదయ సీట్లు సాధించి ధర్మారం గ్రామానికి గర్వకారణమైన పాఠశాల విద్యార్థులను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంజిత్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి,ఉప సర్పంచ్ గణేష్, వార్డ్ మెంబర్ బాలు,మాజీ ఎంపీటీసీ సుభాష్ రెడ్డి,దొడ లింగారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయులు తల్లిదండ్రుల కృషి ఎంతో కీలకమని అభినందించారు.భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు ఆశీస్సులు అందించారు.మన గ్రామానికి ఇలాంటి మరిన్ని విజయాలు చేకూరాలని ఆకాంక్షిస్తూ,అన్ని విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## నేడే రాష్ట్ర మంత్రి అడ్లూరి చేతుల మీదుగా రంజాన్ తోఫాల పంపిణి

**చురకలు,విలేఖరి,వెల్గటూర్,మార్చి 18 :** ధర్మపురి నియోజకవర్గంలో గురువారం రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా మండలాల్లోని ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు తోపాటు, రంజాన్ తోఫాలను పంపిణీ చేయనున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. గురువారం సాయంత్రం 4గంటలకు ధర్మపురిలోని ఎస్ఎచ్గార్డెన్లో ధర్మపురి, బుగ్గారం మండలాల ముస్లిం సోదరులకు,అనంతరం 5,30 గంటలకు ఎండపల్లి మండలం రాజారాంపల్లి ఎస్ ఆర్ గార్డెన్ లో వెల్గటూర్,ఎండపల్లి,పెగడపల్లి, గొల్లపల్లి, ధర్మారం మండలాల ముస్లిం సోదరులకు అందించే ఇఫ్తార్ విందు, రంజాన్ తోఫాల పంపిణి కార్యక్రమంలో మంత్రి అడ్లూరి పాల్గొంటారు.

## 100% సాధించారు

**-హుజురాబాద్‌లో నూరు శాతం ఆస్తిపన్ను వసూలు**

**-ఆర్థిక సంఘం నిధులు వచ్చేందుకు మార్గం సుగమం**

**-మున్సిపల్ సిబ్బందిని అభినందించిన కార్యవర్గం**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మార్చి 18 :** హుజురాబాద్ మున్సిపాలిటీ లో 100% ఇంటి పన్నులు వసూలు అయ్యాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం మార్చి 31 తో ముగియనున్న విషయం తెలిసిందే. అయితే జనవరి వరకే 93% పన్నులు వసూలు అయ్యాయి. గడచిన రెండు నెలల్లో మిగతా ఏడు శాతం పన్నుల వసూలు పూర్తి చేశారు. జనవరి వరకు 93% పన్నులు వసూలు అయ్యేందుకు గత కమిషనర్ కేంసారపు సమ్మయ్యతో పాటు వార్డు అధికారులు విశేష కృషి చేశారు. 100% వసూలు చేయడంతో ఆర్థిక సంఘం నిధులు రావడానికి మార్గం సుగమమైంది. పక్క మున్సిపాలిటీ అయిన జమ్మికుంట లోను 100% పన్నుల వసూలు పూర్తయింది. ఇదిలా ఉంటే హుజురాబాద్ వార్డు అధికారులను మున్సిపల్ చైర్పర్సన్ రొంటాల సుహాసిని, కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, మేనేజర్ భూపాల్ రెడ్డి, తదితరులు అభినందించి బుధవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు.

# తండ్రి రాంరెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం

**-పెద్దపెల్లి జిల్లా మాజీ బిజెపి అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని) మార్చి 18 :** మంథని మాజీ ఎమ్మెల్యే, మా తండ్రి చంద్రుపట్ల రామ్ రెడ్డి ఆశయాలు కొనసాగిస్తామని పెద్దపల్లి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, ఆయన సోదరుడు అనిల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మంథని పట్టణం గాంధీ చౌక్ వద్ద పలు సంఘాల ఆధ్వర్యంలో మంథని మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రామ్ రెడ్డి జయంతి సందర్భంగా సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో పలువురు చంద్రుపట్ల రాంరెడ్డి సేవా నీతిని కొనియాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజల నాయకుడిగా పేరుగాంచిన మంథని మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి ఖమ్మంపల్లి సర్పంచ్ గా రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టారని తెలిపారు. అంచెలంచెలుగా ఎదిగి మంథని శాసనసభ్యులుగా ప్రజాసేవ అందించారని గుర్తు చేశారు. రామ్ రెడ్డి మరణం మంథని రాజకీయానికి తీరని లోటని వారు తెలిపారు. ఆయన నిరంతరం ప్రజల కోసం, రైతుల సంక్షేమం కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. ప్రజా నాయకుడిగా పేరుగాంచిన రామ్ రెడ్డి కుమారులుగా మేము జన్మించడం మా అదృష్టమని వారి తనయులు సునీల్ రెడ్డి, అనిల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ పోద్దాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది రఘోతం రెడ్డి, మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు మూల సరోజన పురుషోత్తం రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కొండపాక సత్య ప్రకాష్, మాజీ ఎంపీపీ మాదాడి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్, విశ్వహిందూ పరిషత్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ గుప్తా, నాయకులు సబ్బాని సంతోష్,పోతరబోయిన క్రాంతి కుమార్, మంత్రి లక్ష్మణ్, నారమల్ల కృష్ణ, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఈద్ ఉల్ ఫితర్ సందేశం

**-ముఫ్తి ఖియాస్ మొహియుద్దీన్**



ఈదుల్ ఫితర్ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, పవిత్ర రంజాన్ మాసంలో చేసిన కఠినమైన క్రమశిక్షణ మరియు ఉపవాసాల తర్వాత అల్లాహ్ ప్రసాదించిన గొప్ప బహుమతి. రంజాన్ నెలలో మనం నేర్చుకున్న సహనం మరియు త్యాగం, తోటి మనుషుల పట్ల ప్రేమను మరియు బాధ్యతను పెంచుతాయి.ఈ శుభ సందర్భంగా, మన సమాజంలో ఐక్యతను, సోదరభావాన్ని మరియు శాంతిని పెంపొందించుకుంటామని మనమంతా ప్రతిజ్ఞ చేద్దాం. మన చుట్టుపక్కల ఉన్న పేదలు, అనాథలు మరియు వెనుకబడిన వర్గాల వారిని మన సంతోషాల్లో భాగస్వాములను చేసినప్పుడే ఈ ఈద్ నిజమైన అర్థాన్ని పొందుతుంది. ద్వేషాలను వీడి, ప్రేమ మరియు పరస్పర గౌరవంతో కూడిన సమాజాన్ని నిర్మిద్దాం. దేశప్రజలందరికీ నా తరపున 'ఈదుల్ ఫితర్' శుభాకాంక్షలు."

**ఇట్లు:**
**మహమ్మద్ ఖియాస్ మొహియుద్దీన్**
**ప్రిన్సిపాల్ మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ రేకుర్తి కరీంనగర్**

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న వెలిచాల రాజేందర్ రావు







**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 19 :** కరీంనగర్‌లోని కరీంనగర్ ఫంక్షన్ హాలులో బుధవారం రాత్రి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్‌రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ నాయకులు, ముస్లిం మైనార్టీ నేతలు, మైనార్టీ సోదరులు పలువురుతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అదేవిధంగా ఎలగందులలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో రాజేందర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు.

## అన్నపూర్ణ అమావాస్య సందర్భంగా అన్నదానం

**-మెట్పల్లిలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలు**



**చురకలు ప్రతినిధి,కోరుట్ల,మార్చ్ 18 :** మెట్‌పల్లి పట్టణంలోని పాత మండల పరిషత్ కార్యాలయంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నపూర్ణ అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ అధ్యక్షులు పుల్ల జగన్ గౌడ్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మైలారపు రాంబాబు,పుల్ల జగన్‌గౌడ్,పుల్ల శ్రీనివాస్ గౌడ్‌లను శాలువాలతో సన్మానించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు తమవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ ప్రజలు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షునికి

# అభినందనల వెల్లువ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 18 :** జగిత్యాల జిల్లా ధర్మపురి జూనియర్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా వెల్గటూర్ కు చెందిన అడ్వకేట్ బందెల రమేష్ ఎన్నిక కావడం పట్ల ప్రజాప్రతినిధులు, నాయకులు, స్నేహితులు హర్షం వ్యక్తంచేశారు. బుధవారం మండల కేంద్రం వెల్గటూర్ లో ఆయనకు స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు గంధ్ర ప్రతాప్ రావు, నాయకులు మేరుగు మురళి గౌడ్,గంధ్ర శ్రీకాంత్ రావు, పెద్దూరి భరత్,బోడకుంటి రమేష్, గుండాటి సందీప్ రెడ్డి, నక్క సురేష్, గుమ్ముల అజయ్, బందెల నరేష్, నరేందుల మోహన్,కస్తూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ పరివర్తన సైనికుడు



**-వృద్ధ తల్లి దండ్రులను విస్మరిస్తున్న పిల్లలకు కౌన్సిలింగ్**
**-పొగాకు వినియోగ వ్యసనం నివారణకు ప్రచారం,అవగాహన సదస్సులు**

**చురకలు ప్రతినిధి,జగిత్యాల, మార్చి 18 :** పొగాకు వ్యసనం సామాజికంగా, వ్యక్తిగతంగా అనేక దుష్పరిమాణాలకు దారి తీస్తుంది.జిల్లా కేంద్రంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులుగా పిల్లల నిరాధరణకుగురైన వయోధి కులకు సేవలందిస్తున్న రిటైర్డ్ తహసీల్దార్, న్యాయవాది హరి అశోక్ కుమార్ పొగాకు నియంత్రణకు విశేష కృషి చేస్తున్నారు.పొగాకు వినియోగం దుష్పరిమాణాలపై ప్రచారం, అవగాహన సదస్సులు..పొగాకు వ్యసనం వ్యక్తుల ఆరోగ్యాన్ని కుదేలు చేస్తున్న నేపథ్యంలో హరి అశోక్ కుమార్ 2013లో తహసీల్దార్‌గా రిటైర్డు కాగా అప్పటినుంచి న్యాయ వాదిగా,సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులుగా సేవలందిస్తూ పొగాకు వ్యసనం దుష్పరిమానాలపై ప్రచారాలు,అవగాహన సదస్సులు నిర్వహిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు. పొగాకు నియంత్రణ పై విశేషంగా పని చేసే వ్యక్తులకు రిసోర్స్ సెంటర్ ఫర్ టుబాకో కంట్రోల్ సంస్థ ఏటా టుబాకో కంట్రోల్ హీరో పురస్కారం అందిస్తుంది .ఈ పురస్కారాన్ని ఆయన ఇటీవల అందుకున్నారు.దేశవ్యాప్తంగా ఎంపికయిన 16మందిలో జిల్లా నుంచి ఎంపికయిన తొలి వైద్యేతర వ్యక్తి కావడం విశేషం.సిగరెట్,తంబాకు, గుట్కా,ఇతరత్రా మత్తు పదార్థాలను తీసుకునే యువత, విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని వీటిని తీసుకోవడం వలన జరిగే నష్టాలను పోస్టర్ల ద్వారా,సామాజిక మాధ్యమాల్లో వీడియోల ద్వారా,అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. సరదాగా మొదలై అలవాటుగా మారుతున్న పొగాకు పదార్థాల వ్యసనాన్ని వీడాలని చెబితే మొదట్లో కొందరు వాగ్వాదాలు చేశారని, దాడులకు కూడా ప్రయత్నించారని మా ప్రతినిధితో అన్నారు.అయినప్పటికీ తరుచుగా పొగాకు అనర్థాలపై ప్రచారం చేస్తున్నానని,సీనియర్ సిటిజెన్స్ కౌన్సిలింగ్ కేంద్రంలో వయోవృద్ధులైన తల్లి దండ్రులను వేదిస్తున్న కొడుకులకు,కోడళ్లకు,కూతుల్లకు కౌన్సిలింగ్ చేస్తూ,అలాగే పొగాకు వ్యసనం మానుకునేలా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నానని చెబుతున్నారు.